## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, సదాశివనగర్ మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9963891967

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం, మార్చి 11, 2026 పేజీలు : 10

### ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికపై
## పోలీస్ కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్



**నిజామాబాద్ రూరల్: మార్చి, 10 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా రాబోయే 99 రోజుల కార్యాచరణపై నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.మార్చి 6, 2026 నుండి జూన్ 12, 2026 వరకు అమలు చేయనున్న ఈ 99 రోజుల ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని కమిషనర్ సూచించారు.

### ముగ్గురు చిన్నారుల హత్య ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ
## భావోద్వేగానికి గురైన షబ్బీర్ అలీ



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 10. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి పట్టణంలో జరిగిన హృదయ విదారక ఘటన అందరినీ కలచివేసింది. కన్నతండ్రే కాలయముడై అభం శుభం తెలియని ముగ్గురు చిన్నారులు షిఫత్, ఆయాత్, మరియం, లను చెరువులో పడేసి హత్య చేసిన ఘటన పట్టణ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ అమానుష ఘటన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ ని తీవ్రంగా కలిచివేసింది.

బాధిత తల్లిని ఓదార్చిన షబ్బీర్ అలీ

ఘటన సమాచారం తెలుసుకున్న వెంటనే షబ్బీర్ అలీ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తన ముగ్గురు బిడ్డలను కోల్పోయి విలపిస్తున్న

### మండుతున్న ఎండలు..
# నీటి కోసం అవస్థలు





## – కూలర్లకు పెరిగిన డిమాండ్

**గాంధారి, మార్చి 10 (ప్రజాజ్యోతి)**

వేసవి కాలం ప్రారంభం కావడంతో గాంధారి మండలంలో ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. మండుటెండలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి

# మండుతున్న ఎండలు..
# నీటి కోసం అవస్థలు

సమస్య క్రమంగా తీవ్రరూపం దాలుస్తోంది. కొన్ని తాండాల్లో బోర్లు ఎండిపోవడంతో మహిళలు బిందెలతో నీటి కోసం బోర్ల వద్ద క్యూల్లో నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. మరికొన్ని చోట్ల దూర ప్రాంతాలకు వెళ్లి తాగునీరు తెచ్చుకోవాల్సి వస్తోందని గ్రామస్థులు తెలిపారు.ఇక వేడి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు కూలర్ల కొనుగోలుకు మొగ్గు చూపుతున్నారు. మండల కేంద్రంలోని ఎలక్ట్రానిక్ దుకాణాల్లో వేసవి నేపథ్యంలో కూలర్లకు పెద్ద ఎత్తున స్టాక్ సిద్ధం చేశారు. చిన్న కూలర్లు రూ.3 వేల నుంచి రూ.6 వేల వరకు, మధ్యస్థాయి కూలర్లు రూ.7 వేల నుంచి రూ.10 వేల వరకు విక్రయిస్తున్నట్లు వ్యాపారులు తెలిపారు. కూలర్ల సైజు, సామర్థ్యాన్ని బట్టి ధరల్లో మార్పులు ఉంటాయని పేర్కొన్నారు.వేసవి సీజన్ ప్రారంభమవుతుండటంతో రాబోయే రోజుల్లో డిమాండ్ మరింత పెరుగుతుందని భావించి వ్యాపారులు ముందుగానే భారీగా స్టాక్ నిల్వచేసినట్లు తెలిపారు. మరోవైపు వేసవి తీవ్రత పెరిగే అవకాశమున్న నేపథ్యంలో అధికారులు తాగునీటి సమస్యపై దృష్టి సారించి అవసరమైన చోట్ల ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ప్రజలు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకుంటూ ఎక్కువగా నీరు తాగాలని వైద్యులు సూచిస్తున్నారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికపై
# పోలీస్ కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్

మంగళవారం కమిషనర్ కార్యాలయం నుండి నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కీలక ఆదేశాలు జారీ చేశారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది కార్యాలయాలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో గ్రామాలను సందర్శిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ అత్యంత కీలకమని, పెట్టుబడులను ఆకర్షించేందుకు మరియు అభివృద్ధికి అనుకూల వాతావరణం కల్పించేందుకు పోలీస్ శాఖ సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. అన్ని పోలీస్ స్టేషన్లలో 5ఎస్ విధానాన్ని అమలు చేయడంతో పాటు రికార్డుల సమగ్ర నిర్వహణ, వాహనాల పార్కింగ్ వ్యవస్థ, రిసెప్షన్ సెంటర్ల ఏర్పాటు వంటి అంశాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.
నేర నియంత్రణలో భాగంగా సీసీటీవీ సర్వైలెన్స్‌ను పెంచడం, గ్రౌండ్ పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయడం అవసరమని పేర్కొన్నారు. రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ "అరేయ్ అలైవ్" కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను కఠినతరం చేయాలని ఆదేశించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.
అలాగే సైబర్ నేరాలు, డ్రగ్స్ దుర్వినియోగం, భరోసా సెంటర్, సఖి సెంటర్, షీ టీమ్స్ సేవలు మరియు మహిళల హక్కులపై ముఖ్యంగా యువత, విద్యార్థుల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని కూడా అధికారులకు ఆదేశించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నిజామాబాద్ అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ కే. శ్రీధర్ రెడ్డి, సీసీఆర్‌బీ ఇన్స్పెక్టర్ అంజయ్య, ఐటీ సెల్ మరియు కమ్యూనికేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా ఆర్టిఐ అడ్వైజర్ గా నాంపల్లినీ నియమించిన రాష్ట్ర కమిటీ

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి మార్చి 10

కామారెడ్డి జిల్లా కేంద్రంలో, అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో, బిబిపేట సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ అధ్యక్షులు (కొంగరి) ఎం. నాంపల్లిని, కామారెడ్డి జిల్లా అడ్వైజర్ గా నియమిస్తున్నట్లు, తెలంగాణ (ఆర్టిఐ ) రాష్ట్ర డైరెక్టర్, ఎం. ఏ.సలీం ఈ సందర్భంగా ప్రకటించారు. బిబిపేట ఆర్టిఐ అధ్యక్షులు నాంపల్లి, సమాజానికి చేస్తున్నటువంటి నిస్వార్థ సేవను గుర్తించి, రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకుందని తెలియజేశారు. అంతేకాకుండా, సహ చట్టం అవగాహన సదస్సులతో పాటు, ఆన్లైన్ మోసాల పట్ల, బాల కార్మిక నిర్మూలన పై, విద్యాహక్కు చట్టంపై, మూఢనమ్మకాలపై, రాజ్యాంగపరమైనటువంటి, అనేక చట్టాల గూర్చి, అవగాహన కార్యక్రమాల నిర్వహించి, ప్రజలను జాగ్రత్తపరచినందుకు, ఆర్టిఐ రాష్ట్ర కమిటీ వీరిని ప్రత్యేకంగా అభినందించింది. ఈ సందర్భంగా నాంపల్లి మాట్లాడుతూ, తమపై పూర్తి విశ్వాసంతో, జిల్లా అడ్వైజర్ గా నియమించి నందుకు, రాష్ట్ర కమిటీకి, అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలోని ప్రతి మండలంలో ఆర్టిఐ కార్యవర్గాన్ని నియమించి, (ఆర్.టి.ఐ) చట్టం యొక్క ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలను జాగృతం చేసి, ప్రతి ఒక్కరికి చట్టాల ప్రాధాన్యతను తెలియపరుస్తామని, వారన్నారు. ఇట్టి కార్యక్రమంలో, రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఎ.సలీం. మహిళా అడ్వకేట్లు, (ఏ జి పి )షబానా బేగం. లతా రెడ్డి.కామారెడ్డి జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.



## ముగ్గురు చిన్నారుల హత్య ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ భావోద్వేగానికి గురైన షబ్బీర్ అలీ



తల్లిని చూసి ఆయన కూడా భావోద్వేగానికి గురయ్యారు. ఆమెను ఓదార్చుతూ ధైర్యం చెప్పే సమయంలో ఆయన కళ్లు చెమ్మగిల్లాయి.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూఒక మనిషి ఇంత క్రూరంగా ఎలా ప్రవర్తిస్తాడు? కన్నబిడ్డలను చంపుకోవడానికి మనసెలా ఒప్పింది? ఇది కేవలం ఒక కుటుంబానికి జరిగిన అన్యాయం కాదు, మానవత్వానికే తలవంపులు అని ఆవేదన వ్యక్తం చేశారు.
ప్రజలకు విన్నపం చేశారు దయచేసి మన చుట్టుపక్కల ఎవరైనా ఆకలితో అలమటిస్తుంటే ఆర్థిక ఇబ్బందులు ఉంటే మనకు తోచినంత మనం సహాయం చేయాలి అలాంటప్పుడు ఇలాంటి సంఘటనలను మనం అడ్డుకోవచ్చు అన్నారు

కుటుంబానికి అండగా నిలిచిన షబ్బీర్ అలీ

బాధిత కుటుంబానికి తక్షణ సహాయం అందిస్తూ ఆయన పలు హామీలు ఇచ్చారు.బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు
ఆ తల్లికి జీవనోపాధి కోసం కాంట్రాక్ట్ ఉద్యోగం కల్పిస్తానని హామీ ఇచ్చారు
నిందితుడికి కఠినమైన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు
రాజకీయ నాయకుడిగా మాత్రమే కాకుండా ఒక మనిషిగా, ఒక తండ్రిగా స్పందించిన షబ్బీర్ అలీ తీరు కామారెడ్డి ప్రజలను కదిలించింది.
ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించే నాయకుడు ఉండటం మా అదృష్టం అంటూ స్థానికులు ఆయనను ప్రశంసిస్తున్నారు.

## త్రైమాసిక తనిఖీలో భాగంగా ఈవీఎం గోదాం తనిఖీ

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ప్రతినిధి మార్చి 10.(ప్రజాజ్యోతి)

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ విక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలసి గోదాంలో భద్రపరిచిన ఈవీఎం యంత్రాల భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు.సీసీ కెమెరాలు, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు భద్రతా నిబంధనల అమలు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోదాంలో ఉన్న రికార్డులను పరిశీలించి, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు.
ఎన్నికల సామగ్రి భద్రతపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, సంబంధిత అధికారులు నిబంధనలను పూర్తిగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డిఓ వీణ, ఎమ్మార్వో హిమబిందు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థి సామాజిక ఏకాగ్రత కలిగి ఉండాలి






### – జిల్లా మానసిక ఆరోగ్యాధికారి డా.రమణ

**రామారెడ్డి మార్చ్ 10 (ప్రజా జ్యోతి)**

శ్వాస సంబంధిత వ్యాయామాలు మరింత చదువుపై ఏకాగ్రతను పెంచుతాయి.సామాజిక సంబంధాలు కలిగి ఉండి చదువుపై బృంద చర్చలు సత్ఫలితాలను ఇస్తాయిరామారెడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలల్లో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఎక్సైజ్ శాఖ ల సంయుక్త ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థులకు "మానసిక ఆరోగ్యం, అధిగమించాల్సిన అవరోధాలు" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ తెలిపారు. ముఖ్య అతిథులుగా జిల్లా మానసిక ఆరోగ్యాధికారి డా.రమణ, ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ రాథోడ్, మండల వైద్యాధికారి డా.సురేష్ , జిల్లా సైకియాట్రిక్ సోషల్ వర్కర్ డా.రాహుల్ పాల్గొన్నారు.

విద్యార్థులనుదేశించి డా.రమణ మాట్లాడుతూ..

పరీక్షా సమయంలో విద్యార్థులు మానసిక సమస్యలను అధిగమించడానికి, ఈ సమయంలో వచ్చే అవరోధాలను వివరించారు. విద్యార్థులు అతిగా చదువుపై దృష్టి కేంద్రీకరించి మానసిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పదవతరగతి అంటే మార్కులు, ర్యాంకులు కాదని జీవితంలో చాలా లక్ష్యాలను సాధించాల్సి ఉంటుందన్నారు. పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడికి గురయ్యి పరీక్షలంటే భయం ఏర్పడుతుందని, ఆందోళన, చదివింది మర్చిపోతామనే భావనకు రావడం, స్నేహితులతో పోల్చుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ మానసిక సమస్యలను అధిగమించడానికి ప్రణాళిక బద్ధంగా క్రమశిక్షణాయుతమైన చదువును కొనసాగించాలని, ప్రతి 40 నిముషాల కోసారి ఒక చిన్నపాటి నడక, మెడిటేషన్ లాంటివి చేయాలన్నారు. ప్రతి రోజు ఉదయం శ్వాస సంబంధిత వ్యాయామాలు, 15ని. ల నడక, రాత్రిపూట సరైన 7నుంచి 8 గం.ల పాటు నిద్ర, ఆరోగ్యకరమైన కార్బోహైడ్రేట్స్, ఫైబర్ భోజనం తీసుకోవాలని సలహాలు, సూచనలు ఇచ్చారు. సానుకూల దృక్పథంతో నేను ఏదైనా సాధించగలను అనే నమ్మకంతో ఉన్నత లక్ష్యాలనేర్పరచుకొని ముందుకు సాగాలని తెలిపారు. పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని ఫెయిల్ అవుతామని తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని, అలా ఎవరైనా మీ స్నేహితులు కానీ ఇంటి వద్ద కానీ కనిపిస్తే తమకు సమాచారం అందించాలన్నారు.

**ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ మాట్లాడుతూ..!**

టీనేజీ వయస్సులో ముఖ్యంగా తొమ్మిది పది విద్యార్థులు శారీరక మానసిక మార్పులకు లోనయ్యే అవకాశం ఉండడంతో మత్తు పదార్థాలను సేవించే ప్రమాదం ఉందని, ఇటువంటి వాటిపట్ల వీలైనంత జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. క్షణికానందం కోసం మత్తు పదార్థాలను తీసుకుంటే మెదడు పై ప్రభావం పడి మానసిక వ్యాధిగ్రస్తులుగా మారే అవకాశం ఉంటుందని, భవిష్యత్తును నిర్మించుకోలేక అంధకారం అనే ఉచ్చులోకి వెళ్లిపోతారని వివరించారు. ఒత్తిడిని తట్టుకోలేక మత్తు పదార్థాలకు బానిసవ్వడమే కాకుండా, సోషల్ మీడియా, సినిమా ట్రిక్స్ లాంటి వాటి జోలికి వెళ్లి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రుల ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. రానున్న రోజుల్లో డ్రగ్స్ కు అలవాటు పడకుండా తన కోసం సమాజం కోసం దేశం కోసం ఆలోచించాలని ఎవరి ఒత్తిడి వల్లనో మత్తు పదార్థాలకు బానిసైతే జైలు జీవితం గడపాల్సి వస్తుందని గుర్తు చేశారు.

**జిల్లా సోషల్ వర్కర్ డా.రాహుల్..!**

పదవ తరగతి అనేది మన భవిష్యత్తులో ఎక్కాల్సిన మొదటి మెట్టని, కష్టపడి ఇష్టంతో చదివి ఎటువంటి మానసిక సమస్యలకు గురికాకుండా మత్తు పదార్థాలకు బానిస కాకుండా చదువు కొనసాగించాలని తెలిపారు. ఈ తరుణంలో విద్యార్థులకు ఎటువంటి మానసిక సమస్యలు ఎదురైన నేరుగా వైద్యులను సంప్రదించాలని లేదా టెలి మానస్ ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 14416 ను సంప్రదించి కౌన్సిలింగ్ పొందవచ్చు అన్నారు. అలాగే డ్రగ్స్ సమాచారం తెలిస్తే 14446 కు సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. అనంతరం విద్యార్థులచేత మాదకద్రవ్యాల నిరోధకానికి ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా.సురేష్, ఉపాధ్యాయులు, పీహెచ్సీ సిబ్బంది, ఎక్సైజ్ సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నుల పంపిణీ



**గాంధారి, మార్చి 10 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని వివిధ గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మంగళవారం ప్యాడ్లు మరియు పెన్నులు పంపిణీ చేశారు. గండివేట్ గ్రామంలో 36 మంది, గౌరారం కలాన్‌లో 22 మంది విద్యార్థులకు, అలాగే గాంధారి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 38 మంది విద్యార్థినులకు ఈ సామగ్రిని అందజేశారు. మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి ఆధ్వర్యంలో ప్రత్యేక ఉపాధ్యాయుడు మంజ పెంటయ్య ఈ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శిల్ప మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. తదనంతరం గండివేట్, గౌరారం ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో సమావేశం నిర్వహించి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశికార్, ఉమాకాంత్, రాములు, బాబు, సరోజ, సరిత తదితరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మ ఒడి కార్యక్రమం





**కామారెడ్డి (ఆర్ సి) 10 భిక్కనూరు (ప్రజా జ్యోతి)**

భిక్కనూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి దివ్య ఆదేశాలతో, మంగళవారం అమ్మ ఒడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మండలంలోని వివిధ గ్రామాల నుండి గర్భిణీ స్త్రీలను ఆశా కార్యకర్తలు ఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యాధికారి గర్భిణీ స్త్రీలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా ల్యాబ్ టెక్నీషియన్ వనశ్రీ ఆధ్వర్యంలో రక్త పరీక్షలు, ఎత్తు, బరువు, రక్తపోటు పరీక్షలు నిర్వహించి, గర్భిణీ స్త్రీలకు ముఖ్యంగా పౌష్టికాహార విలువలను గురించి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య విస్తరణ అధికారి వెంకటరమణ, పూజ, హెల్త్ అసిస్టెంట్ మాధవి, మంజుల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బీర్కూర్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

### అధ్యక్షుడిగా అరికెల రామకోటి గౌడ్ ఎన్నిక

**బాన్సువాడ ఆర్‌సి/బీర్కూర్, మార్చ్ 10 (ప్రజా జ్యోతి):**

బీర్కూర్ మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ అధ్యక్షుడు ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బీర్కూర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా అరికెల రామకోటి గౌడ్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఉపాధ్యక్షుడిగా మేకల నరేష్, ప్రధాన కార్యదర్శిగా తిలకేశ్వరి శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శిగా గాజుల పండరి, కోశాధికారిగా కానూరి శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. సలహాదారులుగా కొప్పుల గంగాధర్, ఆప్టే గణేష్, కాదేపురం గంగాధర్, ఆకునూరి కిరణ్, మేకల రవి, కర్ణకంటి ప్రవీణ్‌లను నియమించారుఅదేవిధంగా సభ్యులుగా సాయిలు, సాయి, శ్రీనివాస్, ఖాసీం, నవీన్, నగేష్, అశోక్‌లను ఎంపిక చేశారు. ఈ నూతన కార్యవర్గం రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు అరికెల రామకోటి గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ తన సొంత ఖర్చులతో ఇన్సూరెన్స్ పాలసీ చేయిస్తానని ప్రకటించారు. రిస్క్ టైంలో రిపోర్టర్లకు ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తానని చెప్పారు. తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రెస్ క్లబ్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అదేవిధంగా ప్రెస్ క్లబ్ తరపున సేవా కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా సభ్యులకు ఎలాంటి సమస్యలు వచ్చినా ముందుండి పరిష్కరిస్తానని, సభ్యులందరూ సమన్వయంతో ముందుకు సాగుతామని తెలిపారు.



## గుండెపోటుతో మున్సిపల్ కార్మికుడు మృతి

**కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 10 (ప్రజా జ్యోతి)**



కామారెడ్డి మున్సిపల్ లో గత 25 సంవత్సరాలుగా మున్సిపల్ కార్యాలయంలో శానిటేషన్ విభాగంలో విధులు నిర్వహించే మహమ్మద్ షరీఫ్ మంగళవారం రోజు ఉదయం 10 గంటల ప్రాంతంలో విధులకు వెళ్లే ముందు ఛాతిలో నొప్పిగా ఉందని తల్లితో చెప్పాడు. హుటాహుటిన కామారెడ్డి లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఇతనికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. వీరిని పరామర్శించడానికి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఎస్ ఐ నగేష్, మున్సిపల్ సిబ్బంది ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## 11 కెవి విద్యుత్ లైన్ మరమ్మత్తులు

### – సర్పంచ్ బండి ప్రవీణ్

రామారెడ్డి మార్చ్ 10 (ప్రజా జ్యోతి)

రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 11 కేవీ విద్యుత్ లైన్ పోల్స్ ప్రమాదకరంగా ఉండడంతో తక్షణమే స్పందించిన గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉపసర్పంచ్ నవీన్, ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం కలగకుండా ముందు జాగ్రత్తతో 33 ఫిట్స్ స్తంభాలను నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ ఏసురత్నం, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నుల పంపిణీ

## సర్పంచ్ అరిగే ధర్మ తేజ

బాన్సువాడ ఆర్ సి, మార్చ్ 10 (ప్రజా జ్యోతి):
బీర్కూర్ మండలంలోని కస్తూర్బా గర్ల్స్ స్కూల్, ఎంజేపీ స్కూల్, జడ్పిహెచ్ఎస్ హైస్కూల్‌తో పాటు మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు మరియు పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ సహకారంతో సోమవారం నిర్వహించారు.
ఈ సందర్భంగా బీర్కూర్ సర్పంచ్ అరిగే ధర్మ తేజ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.
మండలంలో టాపర్‌గా నిలిచే విద్యార్థులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో సన్మానం చేసి సైకిల్‌ను బహుమతిగా అందజేస్తానని కోనేరు శశాంక్ తెలిపారు. భవిష్యత్తులో కూడా పేద ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని ట్రస్ట్ బృందం పేర్కొంది.



ఈ కార్యక్రమంలో బీర్కూర్ సర్పంచ్ అరిగే ధర్మ తేజ, పాఠశాల ఉపాధ్యాయులు, హావరి గంగారాం, సుధాకర్ యాదవ్, తరుణ్, రాహుల్, మహాన్ రావు, ఏముల నవీన్, పబ్బ శేఖర్, రామ్ రమేష్, ఆలపాటి హరికృష్ణ, నవీన్, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కనులపండువగా వేణుగోపాలస్వామి కల్యాణం





**నాగిరెడ్డిపేట్,మార్చి10(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.శ్రీ మదనానంద సరస్వతి పీఠాధిపతి శ్రీ శ్రీ మాదవానంద స్వామి ఆశీస్సులతో వేణుగోపాలస్వామి కళ్యాణం కమణీయంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించి భక్తి శ్రద్ధలతో కళ్యాణ మహోత్సవాన్ని జరిపారు. వేద పండితులు దిగంబర శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి సంప్రదాయబద్ధంగా కళ్యాణం నిర్వహించారు.ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణాన్ని భక్తి పారవశ్యంగా నిర్వహించారు. గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

**తీర్థప్రసాదాలు అందజేసిన శ్రీ మాదవానంద స్వామి**

శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణానానికి హాజరై శ్రీ మదనానంద పీఠాధిపతి శ్రీ శ్రీ మాదవానంద సరస్వతి స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన వేణుగోపాల స్వామి మందిరం పక్కనే నూతన్సంగా నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయ నిర్మాణాన్ని పరిశీలించారు. నిర్మాణ పనులను సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్ ను అడిగి తెలుసుకున్నారు.

# ఆత్మవిశ్వాసంతోనే విజయాలు సాధ్యం

**-- ప్రభుత్వ పాఠశాల నుండి ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ టి.స్రవంతి**

**-- ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే విద్యను మించిన మార్గం లేదు**

**-- పి ఎం సి ఇంటర్నేషనల్ గర్ల్ రోల్ మోడల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా**

కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 10 బిక్కనూరు (ప్రజా జ్యోతి)

భిక్కనూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజు పిఎం సి ఇంటర్నేషనల్ గర్ల్ రోల్ మోడల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల పూర్వ విద్యార్థిని అయినా ప్రముఖ గైనకాలజిస్ట్ టి స్రవంతిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమం మండల విద్యాధికారి రాజగంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. రాజ గంగారెడ్డి మాట్లాడుతూ.. ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించి, ప్రస్తుతం హైదరాబాదులో ప్రముఖ వైద్యాధికారిగా సేవలను అందించడం పాఠశాలకు గర్వకారణం, ఆమెను ఆదర్శంగా తీసుకొని ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అంతా కూడా ఆత్మవిశ్వాసంతో పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు. వైద్యాధికారి టి స్రవంతి మాట్లాడుతూ..విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం కొరకు తాను చదివిన పాఠశాలకి ప్రత్యేక అతిథిగా రావడం చాలా గర్వంగా ఉందని అని తెలిపారు. వైద్యాధికారిగా ఒక్క రోజులో విజయం సాధించలేదని ఎన్నో ఆటుపోట్లను అధిరోహించి ఈ స్థాయికి వచ్చానని. కాబట్టి విద్యార్థినులంతా కూడా క్రమశిక్షణతో కూడిన విద్య, ఉత్తేజం, ప్రేరణ వంటి వాటితో భవిష్యత్తు లో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి దోహదపడతాయని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో చైతన్య స్కూల్, విజ్ఞాన్ స్కూల్, విద్యార్థులతో కలిపి 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



# అంగన్వాడి, పాఠశాలపై జెడ్పీ సీఈఓ చంద్రనాయక్ ఆకస్మిక తనిఖీ



**రాజంపేట మార్చి 10 (ప్రజా జ్యోతి)**
రాజంపేట మండల పరిధిలోని పెద్దాయిపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం మరియు ప్రాథమిక పాఠశాలను జిల్లా పరిషత్ ప్రధాన కార్యనిర్వాహణ అధికారి చంద్రనాయక్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల రిజిస్టర్లను పరిశీలించి, విద్యార్థుల హాజరు వివరాలను తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రత, తాగునీటి సదుపాయాలను పరిశీలించారు. అలాగే విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను, బియ్యం నిల్వలను పరిశీలించారు. విద్యార్థులకు మెను ప్రకారం ప్రతిరోజు భోజనం అందించాలని భోజన ఏజెన్సీ సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు సకాలంలో భోజనం అందించకపోయినా, మెను పాటించకపోయినా తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలకృష్ణ, గ్రామ సర్పంచ్ కమిషెట్టి నరేష్, గ్రామ కార్యదర్శి సోనీ, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అవబృత స్నానంతో బ్రహ్మోత్సవాల ముగింపు

**-- సిద్ధ రామేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు**

**-- ఆదివారం ప్రారంభమై మంగళవారం అమృత స్నానంతో ముగింపు**



**కామారెడ్డి (ఆర్ సి) మార్చి 10 బిక్కనూరు (ప్రజా జ్యోతి)**
బిక్కనూరు పట్టణంలోని శ్రీ స్వయంభు సిద్ధ రామేశ్వర లింగ మహా క్షేత్రంలో బ్రహ్మోత్సవాల నిర్వహి ంచారు. ఈ బ్రహ్మోత్స వాలను ప్రతి ఏటా మూడు రోజులపాటు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా స్వామివారి కళ్యాణం తో పాటు రథోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా చివరి రోజైన మంగళవారం రోజు ఏ ఆటంకాలు లేకుండా బ్రహ్మోత్సవాలు పూర్తయిన సందర్భంగా స్వామివారి పుష్కరిణిలో 108 కలశములతో స్వాపనాభిషేకంతోపాటు, అవబృత స్నాన కార్యక్రమాలతో స్వామివారి బ్రహ్మోత్సవాలను ముగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీధర్, చైర్మన్ లింబాద్రి, ప్రధాన అర్చకులు కొడగండ్ల రామగిరి శర్మ, రాజు, అర్చక బృందం పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ లో అభివృద్ధిపై గ్రామసభ

**గాంధారి మర్చ్ 10(ప్రజాజ్యోతి )**
గాంధారి మండలం తిమ్మాపూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ బంగారి శంకర్, ఉపసర్పంచ్ సౌందర్య అధ్యక్షతన గ్రామసభ మంగళవారం నిర్వహించారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, వీధి దీపాలు, మురికి కాలువల పూడికతీతపై సుదీర్ఘంగా చర్చించారు. పారిశుధ్యం, ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నిర్ణయించారు. గ్రామాభివృద్ధి అజెండాగా సాగిన ఈ కార్యక్రమంలో సెక్రటరీ,పాలక వర్గ సభ్యులు,గ్రామస్తులు, పాల్గొన్నారు.



# అంగన్వాడి సెంటర్ తనిఖీ






**రామారెడ్డి మార్చ్ 10 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్లలో మంగళవారం ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సభ్యులతో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ ప్రతినెల సర్పంచ్ అధ్యక్షతన, ఉప సర్పంచ్ , వార్డు సభ్యుల ఆధ్వర్యంలో కమిటీ సభ్యులుగా సర్పంచ్, ఆశా వర్కర్ , గర్భిణీ మహిళా ఏడు సంవత్సరాల నుండి మూడు సంవత్సరాల పిల్లల తల్లులు మూడు నుండి ఆరు సంవత్సరాల తల్లులు ఒక రిటైర్డ్ ఉద్యోగి , ఒక సైన్స్ టీచర్, కిషోర్ బాలిక , స్వయం సహాయక సభ్యులు ఒకరు లేదా ఇద్దరు , అంగన్వాడి కార్యకర్త ఆశా వర్కర్ ఆధ్వర్యంలో అదేవిధంగా ముఖ్య అతిథులుగా చేసినటువంటి అధికార ప్రతినిధులు ఆధ్వర్యంలో ప్రతినెల లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది. పౌష్టికాహారం పంపిణీ పై అవగాహన కల్పించి గర్భిణీ బాలింతలు ఆరోగ్యవంతంగా ఉండేందుకు సలహాలు సూచనలు చిన్నపిల్లలకి హైట్ వెయిట్ మెజర్మెంట్ చేయడం పౌష్టికాహారం ప్రత్యేకంగా అందించడం లాంటివి కార్యక్రమాం లో వివరిస్తారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హన్మోయ్యొల్లా నవీన్, వార్డు సభ్యులు, పిప్పరి లింబాద్రి, అంగన్వాడీ టీచర్ లు సుజాత,మాధవి,ఆశా వర్కర్ ఉస్కె శాంత, జీవి గారి లావణ్య, గర్భిణీ, బాలింతలు, పిల్లల తల్లులు, పాల్గొన్నారు.

# 108 రోజులు పూర్తయిన శ్రీరామ పారాయణం



**కామారెడ్డి, ప్రతినిధి మార్చి 10. (ప్రజాజ్యోతి)**

శ్రీ రాముని రక్ష సమస్త ప్రాణికోటికి ఉండాలనే సంకల్పంతో కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో గల స్వప్నలోక్ కాలనీలో గత 108 రోజులనుండి శ్రీరామ పారాయణం చేస్తున్నామని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ అర్చకులు శ్రీ హర్ష తెలిపారు. ఈ శ్రీరామ పారాయణం నవంబర్ 22 న ప్రారంభించామని మంగళవారం రోజున పూర్తి అయిందని అన్నారు. ఈ 108 రోజుల పారాయణంలో ప్రతి రోజు హనుమాన్ చాలీసా, ప్రతి శనివారం రామరక్ష స్తోత్రం, పారాయణాలు, సహస్ర దీపాలంకరణ, రుద్రాభిషేకాల వంటి పలు కార్యక్రమాలు భక్తులు, కాలనీ వాసులచే ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ జయరామ జయ జయరామ అంటూ పిల్లలు, మహిళలు, కాలనీ వాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# గాంధారి పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు స్థానిక సర్పంచ్ రేణుక -సంజీవ్ యాదవ్ విజ్ఞప్తి

**గాంధారి, మార్చి 10 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని స్థానిక సర్పంచ్ మమ్మాయి రేణుక--సంజీవ్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ నెల మార్చి 14 నుంచి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో, విద్యార్థులను ప్రతిరోజూ పాఠశాలకు పంపిస్తూ ఇంటి వద్ద కూడా క్రమం తప్పకుండా చదివేలా చూడాలని కోరారు. పరీక్షల మధ్య 2 నుంచి 3 రోజుల విరామం ఉండటంతో, ఆ రోజులలో కూడా విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో పునర్విమర్శ చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల చదువుకు ఇంటి వద్ద ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూసుకోవడం తల్లిదండ్రుల బాధ్యత అని తెలిపారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, ఈ విషయంలో తల్లిదండ్రులు పూర్తి సహకారం అందించాలని సర్పంచ్ మమ్మాయి రేణుక--



సంజీవ్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ మరియు ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.

# మాజీ జెడ్పిటిసి రోడ్డు ప్రమాదంలో మృతి

**రామారెడ్డి మార్చ్ 10 (ప్రజా జ్యోతి)**



రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన మాజీ జడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మంగళవారం కారు ప్రమాదంలో హైదరాబాద్ నుండి కామారెడ్డి తిరుగు ప్రయాణంలో తూప్రాన్ ప్రాంతంలో మాసాయిపేట్ మైసమ్మ సమీపంలో కారు ప్రమాదం సంభవించి మాజీ జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. ఇదే ప్రమాదంలో మరో ఇద్దరు స్వల్ప గాయాలతో క్షేమంగా బయటపడ్డారు. మృతి చెందిన మోహన్ రెడ్డి మృతదేహాన్ని తూప్రాన్ పోలీసులు తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీ గదికి తరలించడం జరిగింది.అని స్థానికులు తెలపడం జరిగింది.

# క్యాసంపల్లి గ్రామంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**కామారెడ్డి రూరల్ మార్చి 10 ప్రజా జ్యోతి**

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల సమగ్ర అభివృద్ధి, పారిశుధ్య పరిస్థితుల మెరుగుదల మరియు ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సమర్థంగా అందించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలో విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాలలో శుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక శుభ్రత డ్రైవ్ చేపట్టారు. గ్రామంలో పరిశుభ్రతను పెంపొందించేందుకు బ్లీచింగ్ పౌడర్ చల్లడం, వాటర్ ట్యాంకులను శుభ్రపరచడం, డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయడం, చెత్తను తొలగించడం, గ్రామ రహదారులను పరిశుభ్రం చేయడం వంటి పనులను చేపట్టారు. గ్రామ ప్రజలకు వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ పనులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొంటుందని, ప్రతి గ్రామస్తుడు తన ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచే బాధ్యత తీసుకోవాలని అధికారులు సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా క్యాసంపల్లి రైతు వేదికలో రైతు వేదిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. రైతులకు ఉపయోగపడే విధంగా వ్యవసాయానికి సంబంధించిన ముఖ్యమైన తేదీలు, రైతు వేదికలలో జరిగే సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాల వివరాలు ఈ క్యాలెండర్‌లో పొందుపరిచినట్లు అధికారులు తెలిపారు. రైతులు రైతు వేదికలను వినియోగించుకుని వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అవలంబించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి ఎంపీడీవో ఎఫ్.సి. బరాణి, ఏఈ రాము, డీఈ స్వామిదాస్, ఏఈ పవన్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో



గ్రామ సర్పంచ్ అడప శ్యామ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మొత్తం 99 రోజుల పాటు మార్చి 6 నుండి జూన్ 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలు, పట్టణాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాలలో అభివృద్ధి పనులను వేగవంతం చేయడం, పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, ప్రజలకు అవసరమైన సేవలను సమర్థంగా అందించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.
అదేవిధంగా గ్రామాలలో ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం, గ్రామ అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు రూపొందించడం, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అధికారులు వివరించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని తమ గ్రామ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా గ్రామాలలో శుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, మౌలిక వసతుల అభివృద్ధి మరియు ప్రజలకు అవసరమైన సేవల అందుబాటు మరింత మెరుగుపడుతుందని అధికారులు తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించాలని వారు కోరారు.

# పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు



**రామారెడ్డి మార్చ్ 10 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలో ఉన్న పాడి రైతులు వారి పశువుల కొరకు గాలికుంటు వ్యాధి ఈనెల 10 నుండి వచ్చే నెల 09 వరకు మండలంలోని ప్రతీ గ్రామంలో పాడిపశువులకి ఉచిత గాలికుంటూ టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల పశువైద్య అధికారి డా. రామచందర్ తెలిపారు. రామారెడ్డి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 147 పాడి పశువులకు టీకాలు వేయడం జరిగింది తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ హన్మయొల్ల నవీన్, వి ఎల్ ఓ శ్రీనివాస్ రావు , జేబీవో నారాయణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# షాబ్దిపూర్ గ్రామంలో ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమం నిర్వహణ





**కామారెడ్డి రూరల్, మార్చి 10 (ప్రజాజ్యోతి):**
కామారెడ్డి మండలం షాబ్దిపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, పరిశుభ్రత, ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తోంది. మొత్తం 99 రోజుల పాటు నిర్వహించబడే ఈ కార్యక్రమం మార్చి 6 నుండి జూన్ 12 వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, అన్ని గ్రామాలలో నిర్వహించబడుతోంది.
ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో శానిటేషన్, పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ, ప్రజల్లో అవగాహన పెంపొందించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. గ్రామాలను స్వచ్ఛంగా, ఆరోగ్యవంతంగా ఉంచడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిస్తున్నారు.
ఈ రోజు షాబ్దిపూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రధాన రహదారులను పరిశుభ్రం చేయడం, చెత్తను తొలగించడం, డ్రైనేజీలను శుభ్రపరచడం, చెత్త నిల్వలను తొలగించడం వంటి పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టారు. గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు. గ్రామంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా చూడాలని, డ్రైనేజీలు క్రమం తప్పకుండా శుభ్రపరచాలని గ్రామ ప్రజలకు సూచనలు చేశారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేకులపల్లి పద్మ మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమంలో గ్రామ ప్రజలు అందరూ చురుకుగా పాల్గొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. గ్రామాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన గ్రామంగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆమె తెలిపారు.
ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. అలాగే అంగన్వాడి టీచర్లు, ఆయాలు, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామంలో నిర్వహించిన శానిటేషన్ కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు.గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, గ్రామ పరిశుభ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా భావించి ముందుకు రావాలని నాయకులు ఈ సందర్భంగా సూచించారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని గ్రామ నాయకులు పేర్కొన్నారు.

# దొంగ నంబర్లతో తిరుగుతున్న డిసిఎం పట్టివేత







**కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 10 భిక్కనూరు (ప్రజా జ్యోతి)**
భిక్కనూరు మండలంలోని టోల్ ప్లాజా వద్ద ఉదయం 11 గంటల సమయంలో భిక్కనూరు పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ క్రమంలో నెంబర్ ప్లేట్ కనిపించకుండా ఆకులతో కప్పి ఉండడాన్ని గమనించిన హెడ్ కానిస్టేబుల్, ఇతర సిబ్బంది అనుమానం వచ్చి వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. వాహన నెంబర్ ప్లేట్ నూూ 21 ఖఇ 4521 ట్యాబ్ ద్వారా చెక్ చేయగా ఆ నెంబర్కు సంబంధించి ఎటువంటి వాహన వివరాలు కనిపించలేదు. దీంతో డ్రైవర్ను వాహనానికి సంబంధించిన ఆర్సి పత్రాలను అడగగా అసలు నెంబర్ నూ 12 ఖఇ 4125 నెంబర్ ప్లేట్లు ఎందుకు మారుస్తున్నావ్ అని డ్రైవర్ను ప్రశ్నించగా, టోల్ ప్లాజా లను తప్పించే క్రమంలో ఉద్దేశపూర్వకంగానే నెంబర్ ప్లేట్లను మార్చానని డ్రైవర్ అంగీకరించాడు. ఇతనిపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేయడం జరిగింది.

# కిష్టాపూర్ లో కందకాల శుభ్రత




**బీర్కూర్, ప్రజా జ్యోతి, మార్చి 10**
బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా డబుల్ బెడ్ రూమ్ ఎదురుగా ఉన్న కందకాలను జెసిబి సహాయంతో శుభ్రం చేయించిన గ్రామ సర్పంచ్ బాన్సువాడ మనెవ్వ గంగోండ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న మురికి కాల్వలను ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హుట్టరి కృష్ణ, సెక్రటరీ శ్రీనివాస్, వార్డ్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు వితరణ

**నాగిరెడ్డిపేట్,మార్చి10(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండలంలోని ఆత్మకూర్,మాల్తుమ్మెద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర ప్రధా కార్యదర్శి సాయిబాబా మంగళవారం పరీక్షా ప్యాడ్లు పెన్సిల్,స్కేల్,వితరణ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి మంచి మార్కులు సాధించి ఉన్నత స్థానానికి చేరుకోని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇస్రోజీవాడి గ్రామంలో ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమం

## పాల్గొన్న సర్పంచ్ చిందం మల్లేష్

**కామారెడ్డి రూరల్, మార్చి 10 (ప్రజా జ్యోతి):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధి, పరిశుభ్రత మరియు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి చేపట్టిన ప్రతిష్టాత్మక "ప్రజా పాలన ప్రణాళిక" కార్యక్రమం లో భాగంగా కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో పరిశుభ్రతను పెంపొందించడం, చెత్త నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ అధ్యక్షత వహించగా, ఉప సర్పంచ్ సిద్ధం స్వామి, గ్రామపంచాయతీ సెక్రెటరీ కల్పన, గ్రామ పాలకవర్గ సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత మరియు ప్రజల భాగస్వామ్యంపై అధికారులు వివరించారు.
కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు తడి చెత్త -- పొడి చెత్త వేరు చేయడం యొక్క ప్రాముఖ్యత గురించి వివరంగా అవగాహన కల్పించారు. ప్రతి ఇంటిలో రోజూ ఉత్పత్తి అయ్యే చెత్తను రెండు భాగాలుగా విభజించి ఇవ్వాలని గ్రామ ప్రజలకు సూచించారు. తడి చెత్తలో వంటింటి వ్యర్థాలు, కూరగాయల తొక్కలు వంటి వాటిని వేరు చేయాలని, పొడి చెత్తలో ప్లాస్టిక్, కాగితం మరియు ఇతర పదార్థాలను వేరు చేసి పంచాయతీ సిబ్బందికి అందించాలని తెలిపారు. ఇలా చేయడం వల్ల చెత్తను సులభంగా నిర్వహించవచ్చని వివరించారు.
అదేవిధంగా గ్రామంలో రోడ్ల పరిశుభ్రత మరియు డ్రైనేజీల శుభ్రత కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన రోడ్లు, కాలువలు, డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తను గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజల సహకారంతో శుభ్రం చేశారు. అనంతరం సేకరించిన చెత్తను ట్రాక్టర్లో తీసుకెళ్లి గ్రామంలోని కంపోస్ట్ షెడ్డు వద్దకు తరలించారు.
కంపోస్ట్ షెడ్డు వద్ద తడి చెత్తను ఎలా నిల్వ చేయాలి, దాన్ని ఎలా కంపోస్ట్ ఎరువుగా మార్చుకోవాలి అనే విషయాలను గ్రామ ప్రజలకు వివరించారు. తడి చెత్తను సరైన విధంగా నిల్వ చేస్తే కొంతకాలం తర్వాత అది సహజ ఎరువుగా మారి వ్యవసాయానికి ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. రైతులు కూడా ఈ కంపోస్ట్ ఎరువును ఉపయోగించుకోవచ్చని సూచించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త సేకరణ విధానాన్ని పాటించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామం పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని, పర్యావరణం కూడా కాపాడబడుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పరిశుభ్రతపై అవగాహన పెరుగుతోందని పేర్కొన్నారు.



ఉప సర్పంచ్ సిద్ధం స్వామి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి ఇంటి నుండి చెత్తను వేరు చేసి ఇవ్వడం ద్వారా గ్రామం మరింత పరిశుభ్రంగా మారుతుందని పేర్కొన్నారు. గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.
గ్రామపంచాయతీ సెక్రెటరీ కల్పన మాట్లాడుతూ గ్రామంలో చెత్త నిర్వహణ పద్ధతులను సక్రమంగా అమలు చేయడం కోసం పంచాయతీ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. చెత్తను వేరు చేసి ఇవ్వడం వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని, గ్రామం ఆరోగ్యకరమైన వాతావరణంగా మారుతుందని చెప్పారు. గ్రామ ప్రజలు కూడా పంచాయతీ కార్యక్రమాలకు సహకరించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో పరిశుభ్రత, చెత్త నిర్వహణపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలను మరింతగా నిర్వహించనున్నట్లు గ్రామ అధికారులు తెలిపారు.



# ఇస్రోజీవాడి గ్రామ మహిళా సంఘం నెలసరి సమావేశం నిర్వహణ

**కామారెడ్డి రూరల్, మార్చి 10 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామ మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రతి నెలా నిర్వహించే గ్రామ సంఘం నెలసరి సమావేశం ఈరోజు గ్రామంలో నిర్వహించారు. ప్రతి నెల 10వ తేదీన జరిగే ఈ సమావేశానికి మహిళా సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సమావేశంలో మహిళా సంఘ కార్యకలాపాలు, ఆర్థిక వ్యవహారాలు, రుణాల చెల్లింపులు, సంఘ అభివృద్ధి వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ఈ సమావేశానికి సీసీ గంగారెడ్డి, శివకుమార్, భాగ్య, గ్రామ సంఘం అధ్యక్షురాలు మరియు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు. సమావేశం ప్రారంభంలో గత నెలలో జరిగిన కార్యక్రమాలు, సంఘ కార్యకలాపాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. అలాగే గ్రామంలోని మహిళా సంఘాల పనితీరును మరింత మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన చర్యలపై సభ్యులకు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా మహిళా సంఘ సభ్యులు తీసుకున్న రుణాలపై ప్రత్యేకంగా చర్చించారు. ముఖ్యంగా శ్రీనిధి ద్వారా గ్రామ సంఘం సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాల్సిన అవసరం ఉందని సీసీ గంగారెడ్డి సూచించారు. రుణాల రికవరీ సకాలంలో జరిగితేనే సంఘం ఆర్థికంగా బలపడుతుందని, తద్వారా మరింత మంది మహిళలకు రుణాలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు.అలాగే మహిళా సంఘం ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించడం ప్రతి సభ్యురాలి బాధ్యత అని పేర్కొన్నారు. రుణాలు సమయానికి చెల్లించకపోతే సంఘంపై ఆర్థిక భారము పడే అవకాశం ఉందని, అందువల్ల అందరూ క్రమశిక్షణతో వ్యవహరించాలని



సూచించారు.ఈ సందర్భంగా మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు మహిళా సంఘాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. మహిళలు సంఘ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొని పొదుపు అలవాటు పెంపొందించుకోవాలని, చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించి కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరచాలని ప్రోత్సహించారు.గ్రామ సంఘం అభివృద్ధి కోసం ప్రతి సభ్యురాలు బాధ్యతగా వ్యవహరించాలని, సంఘాన్ని అన్ని విధాలుగా బలోపేతం చేసి గ్రామంలో ఆదర్శ సంఘంగా నిలిపేందుకు కృషి చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మహిళా సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపు సందర్భంగా మొక్కు

### - స్నేహపూరి నుంచి మద్దికుంట బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం వరకు నేడు పాదయాత్ర



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 10. (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి పట్టణంలోని 17వ వార్డు కౌన్సిలర్‌గా లోలం శ్రీనివాస్ గెలుపొందిన సందర్భంగా నేడు ప్రత్యేక పాదయాత్ర నిర్వహించనున్నారు. ఈ పాదయాత్ర స్నేహపూరి కాలనీ నుంచి మద్దికుంటలోని బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం వరకు కొనసాగుతుంది.ఉదయం 5 గంటలకు స్నేహపూరి కాలనీలోని కామన్ ప్రాంతం వద్ద నుంచి పాదయాత్ర ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.
కౌన్సిలర్‌గా గెలుపొందిన అనంతరం ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసేందుకు మరియు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఈ పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ఆసక్తి గల ప్రజలు నేడు 5 గంటలకు స్నేహపూరి కామన్ వద్దకు చేరుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

# సావిత్రిబాయి పూలే ఆశయాలు స్ఫూర్తిదాయకం

**నిజామాబాద్ రూరల్: మార్చి 10 (ప్రజా జ్యోతి)**
సామాజిక సంస్కరణలకు వెలుగునిచ్చి మహిళల విద్యాభివృద్ధికి మార్గం చూపిన మహనీయురాలు క్రాంతి జ్యోతి మాత సావిత్రిబాయి పూలే ఆలోచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాల ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య అన్నారు.
భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, ప్రముఖ సంఘ సంస్కర్త, రచయిత్రి అయిన సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం సత్యశోధక్ పాఠశాలలో ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు.
మహిళలు, అణగారిన వర్గాలు విద్య ద్వారా అభివృద్ధి సాధించాలని ఆమె చేసిన ప్రయత్నాలు సమాజంలో చైతన్యాన్ని కలిగించాయని తెలిపారు. కులమత భేదాలకు అతీతంగా నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలిగా ఆమె నిలిచారని అన్నారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మిన ఆమె, తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి 1848 జనవరి 1న పూణేలో తొలి బాలికల పాఠశాలను స్థాపించడం ఆమె గొప్ప సేవగా నిలిచిందన్నారు.
కుల వ్యవస్థ, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా మహిళల హక్కుల కోసం ఆ దంపతులు చేసిన పోరాటం నేటి సమాజానికి ఆదర్శమని చెప్పారు. సావిత్రిబాయి పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకుని మహిళా సాధికారత, విద్యాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**మెండోరా: మార్చి/ 10 (ప్రజా జ్యోతి)**
మహిళా విద్యా ప్రగతికి విశేష సేవలు చేసిన మహోనీయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మెండోరా మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి ఘటించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా విద్యా అభివృద్ధికి చేసిన కృషి అపారమని తెలిపారు. సమాజంలో మహిళలకు విద్య హక్కు కల్పించేందుకు ఆమె చేసిన పోరాటం దేశానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ వేణుగోపాల చారి, మండల అధికారులు, సిబ్బంది పాల్గొని సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకున్నారు.



## పదో తరగతి పరీక్షల ఏర్పాట్లపై తహసీల్దార్ సమీక్ష

నిజామాబాద్ రూరల్: మార్చి, 10 (ప్రజా జ్యోతి) సిరికొండ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో మార్చి 14, 2026 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో తహసీల్దార్ ఆర్. రవీందర్ రావు మంగళవారం పాఠశాలను సందర్శించి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని క్లాస్‌రూమ్‌లను పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరా, త్రాగునీటి సౌకర్యం, టాయిలెట్ రూమ్‌లు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించడం ఉపాధ్యాయుల బాధ్యత అని తెలిపారు.
అదే సమయంలో సిరికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా తహసీల్దార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలను పరిశీలించి రోగులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఆరోగ్య కేంద్రంలో శుభ్రత, మందుల లభ్యత, వైద్య సిబ్బంది హాజరు వంటి అంశాలను పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు ఉండేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



# జీపీ దూద్‌గాం లో పారిశుద్ధ్య కార్యక్రమాలు



**మెండోరా: మార్చి /10 (ప్రజా జ్యోతి)**
మెండోరా మండల పరిధిలోని జీపీ దూద్గాం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీలలో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. చెత్తను తొలగించడం, డ్రైనేజీలను శుభ్రపరచడం, నిల్వ నీరు ఉండకుండా చర్యలు తీసుకోవడం వంటి పనులు చేపట్టారు.గ్రామ పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు కలిసిగ్రామంలోని రహదారుల వెంట పేరుకుపోయిన చెత్తను తొలగించారు. అలాగే గ్రామస్తులు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ సర్పంచ్ బాబా సూచించారు. పారిశుద్ధ్యం పాటించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.
గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛ భారత్ మిషన్ వంటి కార్యక్రమాల లక్ష్యం గ్రామాలలో శుభ్రత, ఘన-ద్రవ వ్యర్థాల నిర్వహణను మెరుగుపరచడమేనని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు.

# బ్యాంకు క్లర్క్‌గా ఎంపికైన స్రవంతికి ఘన సన్మానం

**నిజామాబాద్ రూరల్: మార్చి, 10 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండలంలోని పాకాల గ్రామానికి చెందిన మాలవత్ స్రవంతి బ్యాంకు క్లర్క్‌గా ఉద్యోగం సాధించిన సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సన్మానించారు. మండల బంజర సేవా సంఘం అధ్యక్షుడు రూప్ సింగ్ ఆధ్వర్యంలో స్రవంతితో పాటు ఆమె తల్లిదండ్రులు లలిత, తిరుపతిని పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు.

ఈ సందర్భంగా రూప్ సింగ్ మాట్లాడుతూ మారుమూల గ్రామమైన పాకాలలో చదువుకుని ఉన్నత స్థానాన్ని సాధించిన స్రవంతి ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆడపిల్లలను భారంగా భావించే తల్లిదండ్రులు తమ ఆలోచన మార్చుకోవాలని, ఆడపిల్లలు కూడా సరైన విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని తెలిపారు. పాకాల గ్రామానికి చెందిన మాలవత్ పూర్ణిమ, కానిస్టేబుల్ వనిత, బ్యాంకు క్లర్క్‌గా ఎంపికైన స్రవంతి వంటి యువతులు దీనికి నిదర్శనమని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తమ గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని సూచించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయులు స్రవంతిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పాకాల గ్రామంలో విద్యార్థులు చదువుపై ఆసక్తి చూపుతూ మంచి ప్రతిభ కనబరుస్తున్నారని వారు పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మారుమూల గ్రామమైన పాకాల నుంచి అనేక మంది యువత ఉద్యోగాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకువస్తున్నారని అన్నారు. క్లర్కర్ గా జాబ్ పొందిన స్రవంతి మాట్లాడుతూ.. విద్యార్థులు మాలవత్ పూర్ణ ను, కానిస్టేబుల్ వనితను, స్రవంతి నైనా నన్ను



ఆదర్శంగా తీసుకుని మంచి చదువులు చదివి పాకాల గ్రామానికి చదువుకున్న పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. నన్ను ఏ విధంగా సన్మానిస్తున్నారో మీరు ఉన్నంత చదువులు చదివి ఉద్యోగంలో చేరితే ఇంతకంటే ఎక్కువగా మిమ్మలను సన్మానిస్తారని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బంజర సేవా సంఘం ప్రధాన కార్యదర్శి మాలవత్ రవి, సర్పంచ్, స్రవంతి బాబాయి లక్పత్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు స్వప్న, ఉపాధ్యాయుడు షాంద్ పాషా, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పుష్కర ఘాట్, రెసిడెన్షియల్ స్కూల్ పేరు మార్పుపై కలెక్టర్‌కు విజ్ఞప్తి



**మెండోరా:మార్చి /10 (ప్రజా జ్యోతి):**
నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం దూద్గాం గ్రామంలో గోదావరి నది తీరాన పుష్కర ఘాట్ నిర్మాణం చేయాలని, అలాగే గ్రామంలోని రెసిడెన్షియల్ స్కూల్ పేరును మార్పు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ బాబా గ్రామస్తులతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్‌కు వినతిపత్రం సమర్పించారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో అదనపు కలెక్టర్‌ను కలిసిన సర్పంచ్ బాబా గ్రామంలో తీసుకున్న గ్రామ సభ తీర్మానాల ప్రతులను అందజేశారు. గోదావరి నది తీర ప్రాంత అభివృద్ధి కోసం పుష్కర ఘాట్ నిర్మాణం అవసరమని, అలాగే గ్రామ ప్రజల అభీష్టానికి అనుగుణంగా రెసిడెన్షియల్ స్కూల్ పేరు మార్పు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, వీడీసీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కంచెట్టి గంగాధర్ మరణం తీరని లోటు





## ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి భావోద్వేగం

**నిజామాబాద్ రూరల్: మార్చి, 10 (ప్రజా జ్యోతి)**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు కంచెట్టి గంగాధర్ మరణం తీవ్ర విషాదకరమని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. గంగాధర్ తమ మధ్య లేరన్న విషయం తీవ్రంగా కలిచివేస్తోందని ఆయన కన్నీళ్లు పెట్టుకున్నారు. అనారోగ్యంతో కన్నుమూసిన కంచెట్టి గంగాధర్ అంత్యక్రియలు మంగళవారం సాయంత్రం డిచ్‌పల్లి మండలం సుద్దపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొని గంగాధర్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. చివరి యాత్రలో ఎమ్మెల్యే స్వయంగా పాడె మోసి గంగాధర్‌కు కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా వ్యక్తిగతంగా, రాజకీయంగా గంగాధర్ అత్యంత సన్నిహితుడిగా ఉన్నారని తెలిపారు. తన రాజకీయ ప్రయాణంలో, ముఖ్యంగా తన గెలుపులో గంగాధర్ కీలక పాత్ర పోషించారని పేర్కొంటూ భావోద్వేగానికి లోనయ్యారు.
ముక్కుసూటిగా, నిష్కపటంగా రాజకీయాలు చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు గంగాధర్ అని అన్నారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో తనదైన శైలిలో ఉద్యమకార్యచరణతో పనిచేసి స్వరాష్ట్ర సాధనలో కూడా ఆయన పాత్ర ఎంతో ముఖ్యమైందని స్మరించుకున్నారు. గంగాధర్ కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఎమ్మెల్యే ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ రూరల్ అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్, డిచ్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అమృతపూర్ గంగాధర్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మునిపెల్లి సాయిరెడ్డి, డిచ్‌పల్లి సొసైటీ చైర్మన్ రామచందర్, జిల్లా నాయకులు, నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతచెట్టు పై నుంచి పడి రైతు మృతి

**నిజామాబాద్ రూరల్: మార్చి, 10 (ప్రజా జ్యోతి)**
డిచ్పల్లి మండలంలోని మిట్టపల్లి గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చిన్న పోషన్న (55) అనే వ్యక్తి చింతచెట్టు పై నుంచి ప్రమాదవశాత్తు కింద పడడంతో మృతి చెందాడు.
స్థానికుల వివరాల ప్రకారం మంగళవారం మధ్యాహ్నం సుమారు 3.30 గంటల సమయంలో చిన్న పోషన్న తన పొలంలోని చింతచెట్టు పైకి ఎక్కి చింతకాయలు రాల గొడుతుండగా కాలుజారి కింద పడిపోయాడు. కింద ఉన్న రాళ్ల కుప్పపై పడటంతో ఆయన తలకు తీవ్ర గాయాలు అయ్యాయి.
గాయపడిన పోషన్నను వెంటనే చికిత్స కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.
ఈ ఘటనపై మృతుడి భార్య మైలారం చిన్నమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని అన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

## భీంగల్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి మార్చ్ 10**
నిజామాబాద్ జిల్లాభీంగల్ పట్టణంలోని ఎల్ జె ఫంక్షన్ హాల్ లో మంగళవారం భీంగల్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా తిరునగరి పృధ్వీరాజ్, ఉపాధ్యక్షుడిగా ఖ6 రవి, ప్రధాన కార్యదర్శిగా చంద్రమోహన్, కోశాధికారిగా రాగి బ్రహ్మానంద్ ను ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన నూతన కార్యవర్గ అధ్యక్షుడు పృధ్వీరాజ్ మాట్లాడుతూ యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిడి సుధాకర్,డి ఎస్ రవి, జోషి శ్రీనాథ్, గట్ల దామోదర్, ప్రమోద్,చంద్రశేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## నాటు సారా స్వాధీనం... ముగ్గురిపై బైండోవర్ చర్యలు

**నిజామాబాద్ రూరల్: మార్చి, 10 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండలంలోని చీమన్‌పల్లి, తాట్పల్లి గ్రామాల్లో భీంగల్ ఎక్సైజ్ పోలీసులు మంగళవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ముగ్గురు వ్యక్తుల వద్ద నాటు సారా లభించడంతో వారిపై చర్యలు తీసుకున్నారు. నాటు సారా కలిగి ఉన్న మాలవత్ లక్ష్మి, మైపాల్ తదితరులను పట్టుకుని సిరికొండ తహసీల్దార్ ఆర్. రవీందర్ రావు ముందు హాజరుపరిచారు. అనంతరం వారిని బైండోవర్ చేయడంతో పాటు ఇకపై నాటు సారా తయారీ, విక్రయాలకు పాల్పడవద్దని కఠినంగా హెచ్చరించారు.
ఈ సందర్భంగా తహసీల్దార్ రవీందర్ రావు మాట్లాడుతూ నాటు సారా వల్ల అనేక అనర్థాలు జరుగుతున్నాయని, ఇలాంటి మద్యం సేవించడం ఆరోగ్యానికి తీవ్ర హానికరమని తెలిపారు. నాటు సారా తాగడం వల్ల ప్రజలు రోగాల బారిన పడి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని వివరించారు. గ్రామాల్లో నాటు సారా తయారీ, విక్రయాలు పూర్తిగా నిలిపివేయాలని సూచించారు.
ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఇలాంటి అక్రమ మద్యం తయారీ, వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు. అక్రమ మద్యం తయారీ, రవాణా లేదా విక్రయాలపై ఎవరైనా సమాచారం అందిస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో భీంగల్ ఎక్సైజ్ ఎస్సై సిబ్బంది పాల్గొన్నారు



# వర్షాల నష్టానికి రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలి

## బీజేపీ డిమాండ్

**నిజామాబాద్ రూరల్: మార్చి, 10 (ప్రజా జ్యోతి)**

గత సంవత్సరం ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాల వల్ల సిరికొండ, దర్పల్లి మండలాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం ఇప్పటికీ అందకపోవడం బాధాకరమని భారతీయ జనతా పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం సిరికొండ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నక్క రాజేశ్వర్ మాట్లాడుతూ..సిరికొండ మండలంలోని గడ్కోల్, రామడుగు, కొండూర్, పెద్దవాల్గోట్, చిన్నవాల్గోట్ గ్రామాలు అలాగే దర్పల్లి మండలంలోని వాడి, బీరప్ప తండా గ్రామాల్లో వేల ఎకరాల్లో సాగు చేసిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. భారీ వర్షాల కారణంగా పంటలతో పాటు సాగు భూములు కూడా కోతకు గురై అనేక చోట్ల భూముల ఆనవాళ్లు కూడా కనిపించకుండా పోయాయని చెప్పారు. నిత్యావసర వస్తువులు చెడిపోవడంతో పాటు పలువురు రైతుల ఇళ్లు కూడా కూలిపోయాయని పేర్కొన్నారు.

నష్టపోయిన సాగు భూములను మళ్లీ చదును చేసుకోవడానికి రైతులు ఎకరానికి లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. అలాగే బోరు బావులు కూడా చెడిపోవడంతో కొత్త బోర్లు తవ్వించుకోవడానికి భారీ ఖర్చులు భరించాల్సి వస్తోందన్నారు. అధికారులు సర్వే నిర్వహించినప్పటికీ ఇప్పటివరకు రైతులకు నష్టపరిహారం అందించకపోవడం బాధాకరమని విమర్శించారు.ప్రభుత్వం ఎకరానికి రూ.10 వేల నష్టపరిహారం ప్రకటించినప్పటికీ ఐదు నెలలు గడిచినా ఇప్పటి వరకు రైతులకు నయాపైసా కూడా అందలేదని తెలిపారు. రెండు మండలాల్లో కోట్ల రూపాయల నష్టం



జరిగినా బాధిత రైతులను ఆదుకోకపోవడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని సూచిస్తోందన్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి స్పందన లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పూర్తిగా సాగు భూములు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.1 లక్ష, పంట నష్టం జరిగిన రైతులకు ఎకరానికి రూ.50 వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఇళ్లు కూలిపోయిన బాధితులకు ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నక్క రాజేశ్వర్, మండల అధ్యక్షుడు సంజీవ్, మండల ప్రధాన కార్యదర్శి మలోత్ రాజేందర్, నాయకులు కనగందుల గోపి, జంగం గంగాధర్, నాగులపల్లి నవీన్, సుమన్, తూంపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీలో ఖో-ఖో జట్ల ఎంపిక పోటీలు ప్రారంభం

తెలంగాణ యూనివర్సిటీ మరియు యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ, పీజీ, ప్రొఫెషనల్ కళాశాలల విద్యార్థుల కోసం ఖో-ఖో (పురుషులు, మహిళలు) జట్ల ఎంపిక పోటీలు యూనివర్సిటీ ప్లే గ్రౌండ్‌లో ప్రారంభమైనట్లు యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ డా. జి. బాలకిషన్ తెలిపారు.

మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ ఎంపిక పోటీలలో వివిధ కళాశాలల నుంచి వచ్చిన క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి తెలంగాణ యూనివర్సిటీ జట్టుగా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

ఎంపికైన జట్లు కర్ణాటక రాష్ట్రంలోని దావణగెరే యూనివర్సిటీలో నిర్వహించనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఖో-ఖో టోర్నమెంట్ 2025--26లో పాల్గొంటాయని పేర్కొన్నారు. పురుషుల పోటీలు ఈ నెల 26 నుండి 31 వరకు, మహిళల పోటీలు ఏప్రిల్ 1 నుండి 4 వరకు జరగనున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ యూనివర్సిటీ జట్లు ఉత్తమ ప్రతిభ కనబరిచి యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

క్రీడాకారులకు ఈ అవకాశాన్ని కల్పిస్తూ క్రీడా విభాగాన్ని ప్రోత్సహిస్తున్న యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. యాదగిరి రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎంపిక పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను ఆయన అభినందించారు.



ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు ప్రవీణ్ కుమార్, రూప, అనూష, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. బి.ఆర్. నేత, జూనియర్ అసిస్టెంట్ నరేష్ జాదవ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ప్రారంభం

## ఏఐని జీవన ప్రమాణాలను పెంపొందించిందికే వినియోగించాలి ఉపకులపతి ఆచార్య టి. యాదగిరిరావు




**నిజామాబాద్ రూరల్: మార్చి 10 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్సిటీ ఉపకులపతి ఆచార్య యాదగిరి రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ను విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో విస్తృతంగా వినియోగించాలని సూచించారు. ఈ రంగాల్లో సాంకేతికత పురోగతి దేశ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థులు, మేధావులు ఈ రంగాల్లో నిరంతరం కృషి చేసి దేశ భవిష్యత్తుకు బలమైన పునాదులు వేయాలని పిలుపునిచ్చారు.ఇన్ఫోసిస్ రిసోర్స్ పర్సన్ నివాస్ మాట్లాడుతూ ఇన్ఫోసిస్ సంస్థ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను విద్యతో అనుసంధానం చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే టి ఏ కె ఎస్ ప్రతినిధి సత్యం మాట్లాడుతూ విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించడానికి టాస్క్ ఎల్లప్పుడూ సహకరిస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎం. యాదగిరి, వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ హారతి, డాక్టర్ అతిక్, డాక్టర్ నందిని, డాక్టర్ భ్రమరాంబిక, నీలిమ తదితరులు పాల్గొన్నారు.



# రాక్ చర్చ్ లోసావిత్రి బాయి పూలే 129 వ వర్ధంతి



**ఆర్మూర్,మార్చ్ 10 ప్రజాజ్యోతి**

ఆర్మూర్ మండలం గోవిందపేట గ్రామంలోని రాక్ చర్చ్ లో ఇండియా తీయలోజికల్ సెమినరీ బైబిల్ కాలేజ్ ఆధ్వర్యంలో భారతదేశ మొదటి మహిళ ఉపాధ్యాయురాలు అయినటువంటి సావిత్రిబాయి పూలే వర్ధంతి నిర్వహించి వారి సేవలను త్యాగాలను వారు అందించిన విద్య మహిళా అభ్యుదయాన్ని స్మరించుకుంటూ సావిత్రిబాయి పూలే కు నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బైబిల్ ప్రొఫెసర్ పాస్టర్ పాల్( రాజమండ్రి )విచ్చేసి సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడారు మరియు స్థానిక రాక్ చర్చ్ పాస్టర్ బైబిల్ కాలేజ్ రిజిస్టర్ అయిన రెవరెండ్ డాక్టర్ పాస్టర్ అశోక్ దైవ చిత్తం మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారత దేశ మహిళలకు విద్య అందించిన మొదటి మహిళ ఉపాధ్యాయురాలు అని మరియు ఆనాడు ఉన్న వివక్షను ఎదుర్కొంటూ ఎంతో త్యాగముతో ధైర్యంతో ఆనాడు ఉన్న బ్రాహ్మణ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడినారని తెలిపారు. తానుపాఠశాల నిర్వహిస్తూ ప్రతి మహిళకు విద్య నేర్పడానికి పూనుకున్నప్పుడు నాటి బ్రాహ్మణ వ్యవస్థ ఆమెను అడ్డగించి నిందించి అవమానపరిచిన కూడా లెక్క చేయక దేశ ప్రగతికి మహిళా విద్య ఎంతైనా అవసరమని గ్రహించి మహిళలకు విద్య అందించుటకు ఏమాత్రం వెనుకాడ లేదు అన్నారు. అట్టిస్ఫూర్తిని నింపుకొని నేటి మహిళలు విద్యలో ఉద్యోగాల్లో అధికారంలో ముందుకు రావాలని పాతకాలపు కట్టుబాట్లు అణిచివేతలు దాటి ముందుకు సాగాలని స్ఫూర్తినిచ్చారు.కార్యక్రమంలో ప్రొఫెసర్ పాల్ రాజమండ్రి,రెవరెండ్ డాక్టర్ అశోక్ దైవ చిత్తం రెవరెండ్ డాక్టర్ మత్తయి ఆర్మూర్ సొసైటీ డైరెక్టర్ సమూయేలు గంగారం, మహిళలు ఇండియా తీయలాజికల్ సెమినరీ విద్యార్థులు పాలు పొందారు.

# పన్ను వసూలు ప్రక్రియ వేగవంతం చెయ్యాలి

## డీపీఓ.

**. రెంజల్, మార్చ్ 10(ప్రజాజ్యోతి ):**

రెంజల్ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం డిపిఓ శ్రీనివాస్ రావు, డిఎల్పిఓ నాగరాజు ఆకస్మికంగా రెంజల్ గ్రామ పంచాయతీ తనిఖీ చేశారు. ఇందులో భాగంగా గ్రామంలో వాడవాడకు స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ తిరుపతి లలితహనుమండ్లు (బుజ్జి )ఆధ్వర్యంలో పరిశీలించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని పరిసర ప్రాంతాలు శుభ్రత, పరిశుభ్రతను పాటించే విధంగా ప్రభుత్వ చేపడుతున్న నేపథ్యంలో ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ అధికారుల చే పర్యవేక్షణ చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామ సర్పంచ్ తిరుపతి లలిత (బుజ్జి) సూచించారు. ఆర్థిక సంవత్సరం ముగిస్తుంది నేపథ్యంలో ఇంటి పన్ను, వ్యాపారస్తుల పన్ను 100% వసూలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామ పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం గ్రామ పంచాయతీకి విచ్చేసిన డిపిఓ శ్రీనివాసరావు, డి ఎల్ పి ఓ నాగరాజులను గ్రామ సర్పంచ్ తిరుపతి లలితబుజ్జి ఉపసర్పంచ్ శీలం మానస రాకేష్ రెడ్డి, పూలమాలలు శాలువలతో ఘనంగా సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రఫిక్ అహ్మద్ గ్రామ పంచాయతీ కార్యదర్శులు రాజేందర్, సునీల్, సలాం, నవీన్ సాయిబాబా, జూనియర్ అసిస్టెంట్ భాస్కర్, శంకర్, తదితరులు ఉన్నారు.



# ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా ఇఫ్తార్ విందు








**నిజామాబాద్ రూరల్: మార్చి, 10 (ప్రజా జ్యోతి)**

బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లి ప్రాంతంలో అప్నా ఫంక్షన్ హాల్‌లో ముఫ్తి అతిక్ హైమద్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఇఫ్తార్ విందు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్., హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. మౌలానా సయ్యద్ అబ్దుల్ బాకీ నిర్వహించిన దువాలో కమిషనర్ పాల్గొని అనంతరం ఉపవాస విరమణ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రంజాన్ మాసం విశిష్టతను వివరించారు. రంజాన్ అనేది కేవలం ఉపవాసాల నెల మాత్రమే కాకుండా, మనస్సును పరిశుభ్రం చేసుకునే ఆత్మపరిశీలన కాలమని తెలిపారు. ఉపవాసం ద్వారా నియమం, సహనం, క్రమశిక్షణ పెంపొందుతాయని, పేదల పట్ల కరుణాభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. దానధర్మాలు, సహనశీలత, సోదరభావం వంటి విలువలు ఈ పవిత్ర మాసంలో మరింతగా వెలుగులోకి వస్తాయని చెప్పారు. అల్లా కృపతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు నెలకొనాలని ఆకాంక్షించారు. అలాగే అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగి బోధన్ పట్టణానికి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, సీఐలు వెంకటనారాయణ, విజయబాబు, ఎస్సైలు మచ్చేందర్ రెడ్డి, భాస్కరాచారి, మనోజ్, మహేష్, హబీబ్, మజీద్ కమిటీ సభ్యులు, ఎంఐఎం అధ్యక్షుడు మీర్ ఇలియాస్ అలీ, కౌన్సిలర్ మునిషీర్ బాబా, అడ్వకేట్ అబ్బీద్ సుఫి, కౌన్సిలర్ మీరు గౌస్, ఆసిఫ్ సుల్తాన్ మోల్ సాబ్, మహమ్మద్ ఇమ్రాన్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కమిషనర్ హాజరుకావడం పట్ల కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్‌తో విద్యార్థుల హాజరు నమోదు

**నిజామాబాద్ రూరల్: మార్చి, 10 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలంలోని పాకాల గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ విద్యార్థుల హాజరు నమోదు చేస్తున్నారు. ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ ద్వారా విద్యార్థుల హాజరును నమోదు చేసే విధానాన్ని పాఠశాలలో అమలు చేస్తున్నారు. ఈ విధానంలో ప్రత్యేకంగా రూపొందించిన ఆన్‌లైన్ యాప్‌ను ఉపయోగిస్తున్నారు. విద్యార్థులు పాఠశాలకు వచ్చినప్పుడు యాప్‌లోని కెమెరాను ఓపెన్ చేసి వారి ముఖాన్ని స్కాన్ చేస్తే, ఆ యాప్ విద్యార్థి ముఖాన్ని గుర్తించి వెంటనే హాజరు నమోదు చేస్తుంది. ఈ విధానం ద్వారా విద్యార్థుల హాజరు శాతం సరిగ్గా నమోదు అవుతూ, పారదర్శకంగా నిర్వహణ జరుగుతోంది. పాఠశాలకు రోజూ ఎంతమంది విద్యార్థులు హాజరవుతున్నారు, ఎంతమంది గైర్హాజరవుతున్నారు అనే వివరాలు వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు అవుతాయి. దీంతో విద్యాశాఖ ఉన్నతాధికారులు కూడా వెంట వెంటనే హాజరు వివరాలను పరిశీలించే అవకాశం ఉంటుంది. ఈ ఆధునిక విధానం వల్ల పాఠశాలల్లో హాజరు నమోదు మరింత సులభంగా, సమర్థవంతంగా జరుగుతోందని పాకాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్న తెలిపారు. అలాగే



ఈ విధానం ద్వారా విద్యార్థుల్లో పాఠశాలకు నియమితంగా హాజరు కావాలనే అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. సాంకేతికతను విద్యా రంగంలో వినియోగించడం ద్వారా పాఠశాల నిర్వహణలో పారదర్శకత పెరగడమే కాకుండా విద్యార్థుల హాజరు పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయుడు చాంద్ పాషా విద్యార్థులు ఉన్నారు

## ఎమ్మెల్యే గారు మా సమస్యలు పరిష్కరించండి

**-డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇంటి పట్టాలు ఇవ్వాలి**

**-నీటి సమస్యతో ఇబ్బందులకు గురవుతున్న లబ్ధిదారులు**

**-డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు జెగ్గ గంగాదాసు,రాంబాబు**

**ఇందల్వాయి, ప్రజాజ్యోతి న్యూస్ మార్చ్. 10**

ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇప్పటివరకు ఇంటి పట్టాలు ఇవ్వలేదని కాలనీవాసులు, కాలనీ పెద్దలు జగ్గ గంగాదాసు రాంబాబులు ఆవేదన వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నీటి సమస్య అధికంగా ఉందని దీనిని ఎమ్మెల్యే గారు స్పందించి బోర్ మోటారు వేయించాలని మీడియా ద్వారా కోరారు. అలాగే కరెంటు సమస్య ఉన్నందున కరెంటు సమస్యను తీర్చి నీటి సమస్యను లేకుండా చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరారు. కమ్మరి గంగాధర్, సూకూరు రాజయ్య, తలారి బిక్షపతి, ఎడపల్లి సాయిలు, ముకుందం, మెచ్చే సాయిలు తదితరులు పాల్గొన్నారు



# ఏఐపికెఎస్ ఆధ్వర్యంలో కామ్రేడ్ (రావన్న)కు ఘనంగా నివాళులు



**రెంజల్, మార్చ్ 10(ప్రజాజ్యోతి ):**

రెంజల్ మండలం తాడ్ బిలోలి గ్రామంలో మంగళవారం భారత విప్లవ యోధుడు కామ్రేడ్ సుభాష్ చంద్రబోస్ (రావన్న)కు అఖిలభారత ఐక్య రైతు సంఘం గుమ్ముల గంగాధర్, నడిపి నాగన్న, పార్వతి రాజేశ్వర్ ఆధ్వర్యంలో విప్లవ జోహార్ లతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం సభ్యులు మాట్లాడుతూ కామ్రేడ్ (రావన్న) తన జీవితాన్ని పేద ప్రజల కోసం ధారపోసి నిరంతరం కూడు, గూడు, దున్నేవానికి భూమి అనే నినాదంతో పోరాటాలతో సాధించారని గుర్తు చేశారు. 50 సంవత్సరాలు అజ్ఞాతవాసిగా పేదల ప్రజల కోసం జీవితం గడిపిన కామ్రేడ్ (రావన్న) ఆశయ సాధన, బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేశారని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో బోధన్ డివిజనల్ ఏఐయుకేఎస్ కార్యదర్శి సుల్తాన్ సాయిలు, మండల నాయకులు శ్రీపతి మల్లేష్, కాశ రవి, సుదర్శన్, హనుమాన్లు, వైద్యనాథ్, రెంజల్ మండల అధ్యక్షులు మిద్దె పెద్దులు, కార్యదర్శి పసుల గోపాల్, సహాయ కార్యదర్శి సిద్ధ పోశెట్టి, ఏఐపి కెఎంఎస్ ఉపాధ్యక్షులు ఎల్ గంగాధర్, మన్నె పోశెట్టి, జబ్బర్, ఎర్రన్న, అమీర్, సుదర్శన్ గౌడ్, శివాజీ, గంగాధర్, మీరా సాబ్, మేక సాయిలు, పోశెట్టి, తదితరులు ఉన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత



**నిజామాబాదు రూరల్: మార్చి, 10 (ప్రజా జ్యోతి)**

మోపాల్ మండలంలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. కల్పోల్ గ్రామానికి చెందిన రుడావత్ కృష్ణ, బస్సి రంజిత్ తమ వాహనాలలో పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న సమయంలో మోపాల్ ఎస్సై జెడ్. సుస్మిత ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించి వారిని పట్టుకున్నారు.

పట్టుబడిన బియ్యాన్ని డీటీ సివిల్ సప్లైస్ అధికారుల ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించారు. అనంతరం సంబంధిత అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జెడ్. సుస్మిత తెలిపారు.

ఈ సందర్భంగా రెండు వాహనాల్లో పెద్ద మొత్తంలో పీడీఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఒక వాహనంలో 33 క్వింటాళ్లు, మరొక వాహనంలో 38 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు వెల్లడించారు.

ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసే పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలించడం చట్టవిరుద్ధమని, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.